

జ్యోతిష్య సామ్రాట్ శ్రీ పిచ్చుక గిరిరాజు సిద్ధాంతి M.A., (Eng. Lit), M.A. (జ్యోతిష్యం) గారిచే
గణించబడిన ఓం శ్రీ పరాశర జ్యోతిష్య వాస్తు నిలయం, పెద్దాపురం వారి

# శ్రీ వికృతినామ సంవత్సరం 2010-2011

ఆధ్యాత్మిక గంటల పంచాంగాన్నిమీకు సమర్పిస్తున్నవారు

http://www.oursubhakaryam.com





ఉ.షా 2,3,4 పా॥
శ్రవణం 1,2,3,4 పా॥
ధనిష్ఠ 1,2, పాదములు

## మకరరాశి

ఆదాయం : 14
వ్యయం : 14
రాజ్యపూజ్యం : 03
అవమానం : 01

(మీ పేరులోని మొదటి అక్షరం "బో,జా,జీ, జే,జో,ఖా,గా,గీ" అను అక్షరములలో ఒకటి అయినచో మీది మకరరాశి

visit our website : www.oursubhakaryam.com

ఈ రాశివార్కి సంవత్సరం అద్భుతమైన ధన లాభములు ప్రాప్తించును. ధన సంబంధమైన ప్రతి వ్యవహారం ఆశించిన పూర్తి లాభములను కలిగించును. నూతన ఆలోచనలు కార్యరూపం పొందును. వ్యాపారంలో మంచి ఎదుగుదల, ప్రోత్సాహం ప్రాప్తించును. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు లాభం చేకూర్చును. స్పెక్యులేషన్ లాభం చేకూర్చును. అవివాహితుల వివాహ ప్రయత్నాలు విజయం పొందును. జీవన విధానంలో మంచి మార్పులు ఏర్పడును. విద్యార్థులకు ఆశించిన చక్కటి విద్య ప్రాప్తించును. రావలసిన ధనం తేలికగా చేతికి వచ్చును. ఈ సంవత్సరం పాప ప్రాప్తి ఏర్పడదు. పుణ్యం ప్రాప్తించును. జ్ఞానం పెరుగును. అధ్యాత్మికత, దైవ విజ్ఞానం వృద్ధి జరిగి మానసిక, ఆత్మనందం ప్రాప్తించును. పాప, పుణ్యాల విచక్షణ ఏర్పడును. దేవాలయ నిర్మాణంలో పాలు పంచుకొందురు. జీవితపు విలువలనుఅర్థం చేసుకొందురు. కోర్టు వ్యవహారాలు అనుకూలం. గౌరవం పెరుగును.

**మార్చి 2010 :** ఈ మాసంలో స్థిరాస్థి సంబంధించిన విషయాలలో సమస్యలు, వైవాహిక జీవనంలో అశాంతి, రక్త సంబంధమైన దోషాలు ప్రాప్తించును. అనారోగ్య సమస్యలు. ధనాదాయం బాగుండును. నిజాయితీ నిరూపణ జరుగును. వ్యాపారస్తులకు ప్రోత్సాహప్రాప్తి. విద్యార్థులకు చక్కటి విద్యాప్రాప్తి. పితృవర్గం వారికి మంచిది కాదు. ధన ఋణములు తగ్గును.

**ఏప్రియల్ 2010 :** గృహంలో సంతోష కార్యములు,బంధు కలయిక. నూతన గృహం కొరకు నెరవేరును. ధనదాయంలో మంచి వృధి. నూతన వాహనం కోరిక నెరవేరును. జీవన విధానంలో మంచి మార్పులు. పుణ్య కార్యములు నిర్వర్తించుట. ఉద్యోగాదులలో మంచి ప్రోత్సాహం. తండ్రివర్గం వారితో శత్రుత్వాలు. విషక్రిముల వలన అనారోగ్యం.

**మే 2010 :** సంతానలేమి దంపతులు సంతానం కోరిక నెరవేరును. సంతానం వలన లాభములు. సంతోషములు ఈ మాసంలో దనాదాయంలో మంచి అభివృద్ధి, రావలసిన ధనము చేతికి వచ్చును. గృహంలో సంతోషములు. నూతన ఆలోచనలురూపం పొందుట. ఆధ్యాత్మిక ఆలోచనలు వృద్ధి. పాపకార్యములలో పాల్గొనరు. యిచ్చిన మాటల నిలబెట్టుకొందురు. నూతన కార్యములు జయం పొందును. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు విజయం పొందను. ఉద్యోగ వ్యాపారాదులలో చక్కటి ప్రోత్సాహం.

**జూన్ 2010 :** ఈ మాసంలో పెద్ద వయసు వార్కి ఉదర సంబంధమైన చిన్న చిన్న అనారోగ్య సమస్య. జరుగుచున్న పనులలోఆటంకములు. శత్రు విజయం. ధనాదాయంలోమంచి వృద్ధి. సోదరులలో కలయిక. సోదరప్రేమ పొందురు. గృహంలో సంతోష కార్యములు. విద్యాలాభం. జ్ఞాన ప్రాప్తి. వివేకం పెరుగుట, మానసిక ఆత్మానందం

**జూలై 2010 :** ఈ మాసంలో కొద్దిపాటి సమస్యలు. అవివాహితుల వివాహ ౖయత్నాలు విజయం పొందుట. వైవాహికజీవనంలో సంతోషములు. ధనాదాయం బాగుండును. మిత్ర బేధం. పిత్రువర్గం వార్కి అంత మంచిది కాదు. పిత్రువర్గంవారితో సమస్యలు, వ్యాపారాదులలో ప్రోత్సహం.

**ఆగస్టు 2010 :** ఈ మాసంలో వైవాహిక జీవనంలో అశాంతి, జీవిత భాగస్వామి అనారోగ్య సూచన. ధనాదాయం బాగుండును. ఉద్యోగ, వ్యాపారదులలో మంచి ప్రోత్సాహం. పిత్రువర్గం వార్కి మంచిదికాదు. ధన వ్యయం ఈ మాసంలో అధికం. దూర ప్రాంత ప్రయాణాలు మంచివి కాదు. విష క్రిముల ప్రభావం. మిత్రబేధం.

**సెప్టెంబర్ 2010 :** నూతన ప్రోత్సాహం లాభం. వ్యపారాదులలో మంచి మార్పులు. పిత్రువర్గంవారితో సమస్యలు. ఆరోగ్య ప్రాప్తి. ఉన్నతాధికారుల మన్ననలు. గౌరవ ప్రాప్తి. వ్యాపారాదులలో నూతన ఆలోచనలు కార్యరూపం దాల్చి లాభం చేకూర్చును. నూతన పనులు. గృహ సంతోషాలు, నూతన వాహనం కోరిక నెరవేరును. అవివాహితుల వివాహ ప్రయత్నాలు విజయం పొందను. స్థిరాస్తి లాభం.

**అక్టోబర్ 2010 :** ఈ మాసంలోస్పెక్యులేషన్ లాభించున. తండ్రివర్గం వారి సమస్యలు తొలగును. మంచి ధనాదాయం కాని, గౌరవ హాని జరుగును. నూతన ఆలోచనలు విఫలమగును. కార్యరూపం పొంద లేవు. ఆస్తి సంబంధమైన వ్యవహారాదులు లాబం చేకూర్చును. అధికారుల ఒత్తిడి జరుగును. కొద్దిపాటి టెన్షన్. ఉద్యోగ, వ్యాపారాదులలో సమస్యలు ఉండవు.

**నవంబర్ 2010 :** ఈ మాసంలో కొద్దిపాటి అనారోగ్య సమస్య. కాని వెనువెంటనే తొలగును. పట్టుదలతో కార్యములు విజయం పొందును. ఉద్యోగ, వ్యపారాదులలో సామాన్య పరిస్థితి. నష్టము ఏర్పడవు. సూర్యనమస్కారములు నిత్యం చేసేది. నూతన మార్పులు జీవన విధానంలో ఏర్పడును. వ్యక్తిగత జీవనంలో సంతోషములు ప్రాప్తి.

**డిసెంబర్ 2010 :** ఈ మాసంలో సమస్త సమస్యలు తొలగును. సంతానం వలన లాభములు ప్రాప్తించును. సంతాన లేమి దంపతుల సంతాన ప్రయత్నాలు విజయం పొందును. సంతానం మంచి స్థితులు పొందు కాలం. మంచి పనులకు ధనం వినియోగం. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు విజయం. దూర ప్రాంత జీవనం ఆశించువారి కోరిక నెరవేరును. ఇది సంతోష కాలం.

**జనవరి 2011 :** దూర ప్రాంత సందర్శన. ఈ మాసంలో ధన వ్యయం అధికం. న్యాయమైన పద్ధతుల ఆచరణ. ధర్మ వివక్షణ ఉద్యోగ, వ్యాపారాదులలో మంచి ప్రోత్సాహం. గతకాలపు సమస్యలు తొలగును. బంధువులతో సఖ్యత లోపించును. ధనాదాయం బాగుండును. సంతాన సంబంధమైన సంతోషం.

**ఫిబ్రవరి :** ఈ మాసంలో పట్టుదల, ధైర్యం, సాహసం, అధికంగా ఏర్పడును. ధనాదాయం బాగుండును. వ్యాపారాదులలో మంచి ప్రోత్సాహం. శత్రు విజయం. విద్యార్థులకు మంచి కాలం. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు విజయం. భూ సంబంధమైన విషయాలు లాభం చేకూర్చును.

**మార్చి 2011 :** ఈ మాసంలో ఆదాయం బాగుండును. కాని ధన వ్యయం అధికంగా ఏర్పడును. ఉద్యోగ, వ్యాపారాదులలో ప్రోత్సాహం. నూతన ఆలోచనలు కార్యరూపం పొందును. జీవన విధానంలో మార్పులు, విద్యార్థులకు మంచి కాలం.

సమస్త జ్యోతిష్య అవసరాలకు, ఆధ్యాత్మిక విషయాలకు, శుభముహూర్తాలకు సందర్శించండి

http://www.oursubhakaryam.com